శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం

తూర్పు కమ్మపూరు గ్రామం, చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా

ఆర్.సి.నెం. 19/2023 తేది. 26.04.2023

సీల్డ్ టెండర్లు - బహిరంగ వేలం ప్రకటన

అందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము నందు తేది.01.07.2023 నుండి తేది.30.06.2024 వరకు ఒక సంవత్సర కాలం పాటు శ్రీ అమ్మవార్లకి భక్తులు సమర్పించిన చీరలు, రవికలు సేకరించుకొను లైసెన్సు హక్కునకు సీల్డ్ టెండర్లు మరియు బహిరంగ వేలం పాట తేది.09.05.2023 ఉదయం 11.00 గం.లకు జరుగును. పాటలో పాల్గొను వారు పాటకు ముందు ధరావత్తు రూ.1,00,000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను. టెండరు షెడ్యూలు కొరకు రూ.200/- చెల్లించి ప్రకటన తేది నుండి 09.05.2023 ఉదయం 9 గంటల వరకు పై దేవస్థాన కార్యాలయం నందు పొందవచ్చును. తేది. 09.05.2023 ఉదయం 10 గంటల లోపు టెండర్ షెడ్యూల్‌లో నిర్దేశించిన ధరావత్తు చెల్లించి కార్యనిర్వహణాధికారి వారి దాఖలు చేయవలెను. అదే రోజు ఉదయం 11:00 గంటలకు దేవదాయ శాఖ అధికారి సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. పై తెలిపిన లైసెన్సు హక్కునకు పాట తెగిన వెంటనే హెచ్చుపాటదారు పాట మొత్తం చెల్లించవలెను. తదుపరి ఆమోదం కొరకు ఉన్నతాధికారులకు పంపబడును. పూర్తి వివరములకు పై కార్యాలయం నందు తెలుసుకొనవచ్చును.

K.ఇంద్రసేనా రెడ్డి గారు
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

K.నవీన్ కుమార్
కార్యనిర్వహణాధికారి
సెల్ : 96033 05591

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

బ్రాంచ్ : గూడూరు : డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐసిఐసి బ్యాంక్ పైన, మెయిన్ రోడ్, గూడూరు, నెల్లూరు (జిల్లా).

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌సియల్‌టి బెంచ్-2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30-11-2022 ప్రకారం అనుమతిపొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడిఉన్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.28-04-2023న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా: 1) శ్రీవేణు గోపాల ట్రేడర్స్ తరుపున యజమాని : యాకసిరి వేణు, తండ్రి : వెంకయ్య, డోర్ నెం: 1-41682, వివేకానంద రోడ్, యమ్.వి.నగర్, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా-524101. 2) యాకసిరి వేణు తండ్రి : వెంకయ్య, డోర్ నెం:1-41682, వివేకానంద రోడ్, యమ్.వి.నగర్, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా-524101, 3) యస్. మస్తానయ్య, తండ్రి: లేటు మస్తానయ్య, తిలక్ నగర్, పాలిటెక్నిక్ కాలేజి ఎదురు, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా-524101, 4) యాకసిరి సరస్వతి, భర్త: యాకసిరి వేణు, డోర్ నెం:1-41682, వివేకానంద రోడ్, యమ్.వి.నగర్, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా-524101.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : రూ.36,78,378/- (అక్షరాలా ముప్పై ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే), లోన్ అకౌంట్ నెంబరు : GUDRBTF1507280003. డిమాండ్ నోటీసు తేది : 25-01-2023.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు ఆస్తులు యాకసిరి వేణు, తండ్రి : వెంకయ్య, వారి పేరుతో గలవు. ఆస్తి వివరాలు: యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్‌డిస్ట్రిక్ట్, గూడూరు మండలం, గూడూరు మునిసిపల్ ఏరియా, గూడూరు గ్రామము పశ్చిమ, అకౌంట్స్ వార్డు నెం.1, మాలవ్య నగర్ ఏరియాకు తూర్పువైపున గల డి.నెం.416 నందు 27 అంకణములు 21 చ॥అ॥లు లేదా 218 1/3 చ॥గ॥లు లేదా 182.58 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : పసుపులేటి నాగరాజు యొక్క ఇంటి గోడ, పడమర : బొలిగర్ల కోటేశ్వరయ్య యొక్క ఖాళీస్థలము నుండి కొంత విస్తీర్ణము మరియు కొండూరు వాసుదేవమ్మ యొక్క ప్రహరీగోడ, ఉత్తరం : 6 అ॥ల వెడల్పుగల నడకమార్గం నుండి మెయిన్‌రోడ్ రాకపోకలకు వెళ్ళునది, దక్షిణం : సి. విశ్వనాథం యొక్క గోడ నుండి కొంత విస్తీర్ణము మరియు వై. వెంకట మునినాయుడు యొక్క ప్రహరీగోడ. ఈ హద్దుల మధ్యగల 27 అంకణములు 21 చ॥అ॥లు లేదా 218⅓ చ॥గ॥లు లేదా 182.58 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము అందులోని నడకమార్గం హక్కుతోగల మరియు అన్ని ఇతర అనుభుక్తపు హక్కులతో సహా ఆస్తి.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (యస్‌యఫ్‌యల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా అస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేది :27-04-2023, ప్రదేశం: నెల్లూరు-1 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి



మాట్లాడుతున్న ఎంపీపీ తనుజారెడ్డి

వెంకటగిరిరూరల్: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ తంబిరెడ్డి తనుజారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తనుజారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఓల్టా సర్టిఫికెట్లు మంజూరు చేసేందుకు అధికారు లు సహకరించాలని తహసీల్దార్ పద్మావతిని కోరారు. స్పందించిన తహసీల్దార్ పద్మావతి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓల్టా సర్టిఫికెట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు తుమ్మూరు మస్తాన్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న భూ సర్వేలో లబ్ధిదారులకు పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. ఫారెస్ట్ స్థలాల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్, అటవీశాఖ అధికారులను కోరారు. వైస్ ఎంపీపీ భూపతి సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో రేషన్‌బియ్యం వ్యాన్ ఇంటింటికీ వెళ్లడంలో జాప్యం జరుగుతుందన్నారు. అనంతరం సిద్ధవరం పంచాయతీలో ఖాళీగా ఉన్న క్షేత్రసహాయకుని పోస్టు భర్తీ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కరిముల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింహవాహనంపై చెన్నకేశవుడు

గూడూరు: చెన్నకేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు సింహవాహనంపై ఊరేగారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి సింహవాహనంపై స్వామి వారు ఊరేగారు. కృష్ణకుమార్, అనుపమ ఉభయకర్తలుగా వ్యవహరించారు.

వేడుకగా విగ్రహ ప్రతిష్ట

చిట్టమూరు: మండలంలోని దరఖాస్తు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామదేవత ఎల్లసిరమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. మహా కుంభాభిషేక వేడుకల్లో భాగంగా ఉదయం మహాపూర్ణాహుతి, అమ్మవారి నేత్ర దర్శనం, హారతి పూజలు జరిపారు. యాగశాల్లో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

ప్రభుత్వ స్థలాలను వినియోగంలోకి తెస్తాం



శిథిలావస్థకు చేరిన బీసీ బాలికల వసతిగృహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి

కోట: మండలకేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు, స్థలాలను వినియోగంలోకి తెస్తామని ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి తెలిపారు. బుధవారం కోట బజారువీధిలో ఆక్రమణల తొలగింపును ఎమ్మెల్సీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమణల తొలగింపుతో ప్రజలకు కష్టాలు తొలగుతాయన్నారు. దుకాణాలు కోల్పోతున్న చిరు వ్యాపారులను ఆదుకుంటామన్నారు. వారి కోసం ప్రభుత్వ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి, తక్కువ అద్దెతో దుకాణాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. నిరుపయోగంగా ఉన్న బీసీ బాలికల వసతి గృహం, ఎస్సీ బాలుర వసతిగృహ భవనాలను పరిశీలించారు. ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరుకుని కూలే స్థితిలో ఉన్నాయన్నారు. ఉన్నతాధికారులతో చర్చించి, వాటిని వినియోగంలోకి తెచ్చేలా చూస్తామన్నారు. ఎమ్మెల్సీ వెంట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

సీఆర్ రెడ్డి సేవలు మరువలేనివి



డాక్టర్ జనార్దన్‌రెడ్డి, రోహిణి, సుధీర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎంపీ, ఎమ్మెల్సీ, ఆర్డీఓ తదితరులు

గూడూరు: డాక్టర్ సీఆర్‌రెడ్డి ప్రజలకు అందించిన వైద్య, సామాజిక సేవలు మరువలేనివని తిరుపతి ఎంపీ గురుమూర్తి అన్నారు. ఎంపీ బుధవారం పట్టణంలోని డాక్టర్ సీఆర్‌రెడ్డి నివాసంలో డాక్టర్ సీఆర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీ మాట్లాడుతూ సీఆర్‌రెడ్డితోపాటు ఆయన కుమార్తె డాక్టర్ రోహిణి, అల్లుడు జనార్దన్‌రెడ్డి పేదలకు వైద్యసేవలందజేయడమే కాకుండా, సామాజిక సేవల్లోనూ ముందుంటున్నారన్నారు. అలాగే విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పేదలకు వైద్యంతోపాటు, వారి ఉన్నతికి చదువులకు కూడా సాయం అందజేసిన, చేస్తున్న ఘనత కూడా వారి కుటుంబానికే దక్కుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఆర్డీఓ కిరణ్‌కుమార్, గూడూరు శ్రీనివాసులురెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, వాయిగండ్ల నాగరాజు, చింతం రెడ్డి సురేష్‌రెడ్డి, కొండూరు సునీల్‌రెడ్డి తదితరులున్నారు.

కనులపండువగా శివపార్వతుల కల్యాణం




శివపార్వతుల కల్యాణం జరుపుతున్న అర్చకులు

గూడూరు: కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శతవార్షిక కుంభాభిషే క ఉత్సవాల్లో భాగంగా బుధవారం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు విశేషాలంకరణ చేసి, పూజలు చేశారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శివపార్వతుల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాట ప్రదర్శన భక్తులను అలరించింది.









శ్రద్ధాంజలి



DRW కాలేజి సెక్రటరీ & కరస్పాండెంట్‌గా
42 సం॥లు ఎందరో విద్యార్థినుల అభివృద్ధికి
కృషి చేసి అంచెలంచెలుగా కళాశాల అభ్యున్నతికి
విశిష్ట సేవలందించి తిరిగి రాని లోకాలకు తరలి వెళ్లిన
స్వర్గీయ డా॥ చిల్లకూరు రాధాకృష్ణారెడ్డి గారి
ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా
భగవంతుని ప్రార్థిస్తూ...

స్వర్గీయ డాక్టర్ చిల్లకూరు రాధాకృష్ణారెడ్డి గారు

జననం 01-03-1929 | మరణం 24-04-2023

కళాశాల యాజమాన్యం

ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర
సిబ్బంది, విద్యార్థినులు
దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలు
గూడూరు